# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 40 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 01 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 40 01-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ..

3లో

## హైదరాబాద్-విజయవాడ రహదారిపై టోల్ ఛార్జీల తగ్గింపు!



విజయవాడ మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఇది నిజంగా శుభవార్తే. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (%చీనూ×%) ఈ మార్గంలో వాహనదారులకు ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ఉన్న ప్రధాన టోల్‌ప్లాజాల్లో రుసుములను తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇక నుంచి తక్కువ ఖర్చుతో ముందుకు సాగవచ్చు. టోల్ తగ్గింపు నిర్ణయం నేటి అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (%చీఎ%-65)పై తెలంగాణలోని చౌటుప్పల్ మండలం పంతంగి, నల్గొండ జిల్లాలోని కేతేపల్లి మండలం

- తరువాయి 2లో..

# పేదరికం లేని.. సమాజమే లక్ష్యం

- బాగా పనిచేసిన మార్గదర్శకులకు సన్మానం... ఆగస్టు 15 నాటికి పీ4కు ఒక రూపం తీసుకొస్తాం
- కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పానికి శ్రీకారం చుట్టామని, పీ4 భావితరాల భవిష్యత్తు కోసం రూపొందించిన కార్యక్రమమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సమాజంలోని సంపన్నులను పేదలతో అనుసంధానించి, పేదరికాన్ని నిర్మూలించేందుకు ఉద్దేశించిన 'మార్గదర్శి- బంగారు కుటుంబం, పీ4- జీరో పావర్టీ' కార్యక్రమాన్ని ఆయన ఆదివారం అమరావతిలో ప్రారంభించారు.**

పారిశ్రామిక, విద్యా, వ్యాపార, వాణిజ్య రంగాల్లోని ప్రముఖులను ఒకే వేదికపైకి ఆహ్వానించిన ప్రభుత్వం.. పేదల అభ్యున్నతికి వారు మార్గదర్శనం చేసేలా కర్తవ్యాన్ని నిర్దేశించింది. తెలుగువారి తొలి పర్వదినమైన ఉగాదిని

2లో..



# పేదల అభ్యున్నతికి బాట



అమరావతి మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**గత ప్రభుత్వంలో వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని వస్తే.. అందులో మాకు వాటాలు ఎంతిస్తారని అడిగేవారని, ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంలో పెట్టుబడిదారులను.. అట్టడుగునున్న పేదల అభ్యున్నతికి ఎలా వాటా కల్పిస్తారని అడుగుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.**

అది వాటాలు అడిగే సర్కారు అయితే.. మీ ఎదుగుదలలో వాటాలను పంచండని చెప్పే ప్రభుత్వమిదని తెలిపారు. ఇటువంటి ప్రభుత్వంలో మేం కలిసి ఉన్నందుకు గర్వంగా ఉందని చెప్పారు. ఆదివారం నిర్వహించిన పీ-4 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. 'పీ-4 అంటే డబ్బు ఇచ్చేయడం అనుకుంటారు. కానీ, ఇది చాలా కీలకమైంది. సగటు మనిషి ఎవరికైనా చదువుకునే సమయంలోనో, ఎదుగుదామనే సమయంలోనో.. సరైన సలహా ఇచ్చేవారు కావాలి. అది మాట సాయమైనా, చిన్నపాటి ధనసాయం అయినా కావొచ్చు. అటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వమే చేపట్టడం అభినందనీయం. ఈ ఉగాది మన రాష్ట్రాభివృద్ధిలో చరిత్రాత్మక రోజుగా నిలిచిపోతుంది. సమాజంలో ఉన్నతస్థాయికి వెళ్లినవారు.. కింది వర్గాలకు సాయం అందించే పథకానికి శ్రీకారం చుట్టిన సీఎంకు హ్యాట్సాఫ్' అని పేర్కొన్నారు.

### భవిష్యత్ తరాల కోసం ఆలోచిస్తారు

'రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల కోసం ఆలోచిస్తాడు. విజనరీ లీడర్ వచ్చే తరం కోసం ఆలోచిస్తారు. అటువంటి నేతే చంద్రబాబు. అందుకే ఆయన వెనుక మేం ఉన్నాం. ఆయన ఎప్పుడూ రెండు, మూడు తరాల కోసం ఆలోచిస్తుంటారు. ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు మేమున్నామనే చిన్నపాటి ధైర్యం, ఆశ కల్పిస్తే ఎంతకైనా ఎదుగుతారు. ఎదిగే వయసులో దిశానిర్దేశం చేసే వ్యక్తులు ఉంటే.. అద్భుతమైన ఫలితాలు సాధించగలరు. మనం ఎదగడమే కాదు, పది మందిని ఎదగనిచ్చేలా పనిచేయాలని, కష్టాల నుంచి ప్రజలను బయటకు తీసుకురావాలనేది ఈ కార్యక్రమం ఉద్దేశం. సినిమాల్లో రెండున్నర గంటల్లో సమస్యలకు పరిష్కారం చూపొచ్చు. కానీ, నిజ జీవితంలో సాధ్యం కాదు. పేదలకు అన్నివిధాలా ఆదుకునేందుకు విజనరీ నాయకుడి నేతృత్వంలో ప్రభుత్వం పూనుకోవడం అద్భుతం. రాష్ట్రంలో

- తరువాయి 2లో..

# ఆస్తి పన్ను బకాయిలపై రాయితీ..

## నేటితో ముగియనున్న గడువు

అమరావతి మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆస్తి పన్ను బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వడ్డీ రాయితీ గడువు నేటితో ముగియనుంది. ఈ నెల 25న 50 శాతం రాయితీ ప్రకటించగా, శనివారం ఒక్క రోజే రూ.60 కోట్లు వచ్చాయి. మొత్తంగా పట్టణ, స్థానిక సంస్థల్లో గత ఐదు రోజుల్లో రూ.204 కోట్లు వసూలు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా పన్ను వసూళ్లు గణనీయంగా పెరిగాయి. ఇది నగదు కొరతతో బాధపడుతున్న మున్సిపల్ సంస్థలకు పెద్ద ఊరటనిస్తోంది. 26వ తేదీన రూ.32 కోట్లు, 27వ తేదీన రూ.40 కోట్లు, 28వ తేదీన రూ.38 కోట్లు, 29వ తేదీన రూ.60 కోట్లు, 30వ తేదీన రూ.34 కోట్లు వసూలు అయ్యాయి.

**ఆస్తి పన్ను బకాయిలపై రాయితీ - ఈరోజు సెలవు అయినా పన్ను వసూళ్లు**

రంజాన్ కారణంగా ఈరోజు




సెలవు అయినా పన్ను వసూళ్లకు వీలుగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారు. నిన్న ఉగాది పండుగ కావడంతో ఎక్కువ మంది పన్ను చెల్లింపులు చేయలేకపోయారు. అయితే ఇవాళ ప్రజలు భారీగా వచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. కాగా ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ మాఫీపై

- తరువాయి 2లో..

## ఏపీలో రేపటి నుంచి మరో ఉచిత సిలిండర్.. మంత్రి నాదెండ్ల



అమరావతి మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలో దీపం-2 పథకం కింద ఇప్పటి వరకు 99 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. లబ్ధిదారులకు ఏప్రిల్ 1 నుంచి జులై 31 మధ్య మరో సిలిండర్ ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. విశాఖలో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని పవన్ కళ్యాణ్ తపన పడుతున్నారని చెప్పారు. త్వరలోనే భారీ పెట్టుబడులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్..

## వరంగల్ మహిళా మావోయిస్టు మృతి

**దంతేవాడ: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. బస్తర్ ప్రాంతంలో సోమవారం భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఆమెను వరంగల్ వాసి రేణుకగా గుర్తించారు. మృతురాలి తలపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.**



దంతెవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో డీఆర్‌జీ సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈక్రమంలో మావోయిస్టులు కాల్పులకు తెగబడగా.. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనాస్థలంలో ఓ మహిళా నక్సలైట్ మృతదేహాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

మృతురాలిని తెలంగాణలోని వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్, ఛైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆమె తలపై రూ.25లక్షల రివార్డు ఉన్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీఎత్తున తుపాకులు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.

తాజా ఎన్‌కౌంటర్‌తో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 135 మంది మావోయిస్టులను భద్రతా సిబ్బంది హతమార్చారు. ఇందులో 119 మంది ఒక్క బస్తర్ డివిజన్‌లోనే మరణించినట్లు అధికారులు తెలిపారు. గత శనివారం సుక్మా, బీజాపూర్‌లో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో 18 మంది మావోయిస్టులు చనిపోయారు. వీరిలో 11 మంది మహిళలే కావడం గమనార్హం.

## ముంబై ఆసుపత్రికి కొడాలి నాని

### గుండెలో మూడు కవాటాలు క్లోజ్ బైపాస్ సర్జరీకి ఎయిర్ అంబులెన్స్ లో తరలింపు



అమరావతి మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని ఆరోగ్య స్థితి విషమించటంతో మెరుగైన వైద్యసాయం కోసం ముంబైకి తరలించారు. కొద్దిరోజుల కిందట కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో గత వారం రోజులుగా నాని చికిత్స పొందుతూ సోమవారం డిశ్చార్జ్

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

### మహా విపత్తు

భూకంపం మనిషి జ్ఞానాన్ని పరిహసించే ప్రకృతి విపత్తు. 'మానవ అహంకారం ప్రపంచాన్ని త్యాగం చేస్తుందా? ఆడంబరమైన గృహాల పట్ల దాని కోరికను తీర్చుకోడానికి? బట్టతలలా వున్న ఆ గోళాన్ని సుదూర అంతరిక్షం చూస్తుందా? ఇప్పుడు ఆ భూమాత చెప్పేది నాకు వినబడుతోంది/ నన్ను ఒకప్పుడు భూమి అని పిలిచేవారు/ కానీ ఇప్పుడు, ఆనందం లేకుండా ఏడుస్తున్నాను/ చెట్లు లేని గోళం ఇకపై భూమి కాదు' అంటారు కవి గర్విట్. మయన్మార్, థారులాండ్‌ను శుక్రవారం రెండు భారీ భూకంపాలు వణికించాయి. శనివారం మరోసారి భూప్రకంపనలు రావడంతో ప్రజలు భీతిల్లారు. రిక్టార్ స్కేల్ మీద ఈ భూకంపాల తీవ్రత 7.7, 6.8గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. ఈ పెను విపత్తులో మృతుల సంఖ్య పదివేలు దాటే అవకాశం వుందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం సంభవించడంతోపాటు, వందల సంఖ్యలో భారీ భవనాలు, ప్రార్థనాలయాలు, సాధువుల మఠాలు పేకమేడల్లా కుప్పకూలాయి. శిథిలాల కింద చిక్కుకుని అనేకమంది విలవిల్లాడుతున్నారు. రెండు దేశాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు అత్యయిక పరిస్థితిని ప్రకటించాయి. మయన్మార్‌లోని మాండలే నగరంలో అత్యధిక ప్రాణనష్టం సంభవించగా, ఐకానిక్ అవ బ్రిడ్జ్ పక్కనే వున్న ఇర్రవడ్డి నదిలో కూలిపోయింది. మయన్మార్‌లో 1946 తర్వాత ఇదే అతి తీవ్రమైన భూకంపం. ఈ ప్రభావం భారత్‌తో పాటు చైనా, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ కనిపించింది.

'భూకంపాలు ప్రజలను చంపవు%ొ% భవనాలు చంపుతాయి' అంటాడు జపాన్‌కు చెందిన ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ షిగేరు బాన్. ప్రకృతిని మనం గౌరవించనంత కాలం ఇలాంటి వైపరీత్యాలు తప్పవు. భూ వైజ్ఞానిక పరిశోధనల ప్రకారం.. టిబెట్ పీఠభూమి ప్రాంతంలో సంక్లిష్టమైన టెక్టానిక్ పలకలపై వున్నందున మయన్మార్‌కు భూకంప ముప్పు ఎక్కువ. ఇక్కడి టెక్టానిక్ పలకలు ఏటా 0.7 అంగుళాల చొప్పున పరస్పర వ్యతిరేక దిశలో కదులుతున్నాయి. ఫలితంగా పుట్టుకొచ్చే ఒత్తిడి భూకంపాలుగా మారుతుంటుంది. ఇక్కడ దశాబ్దానికొక్క భారీ భూకంపం నమోదవుతోంది. అయితే సహజమైన ఈ కారణాలతో పాటు మానవ కార్యకలాపాలు కూడా భూలోపలి పొరలపై తీవ్రమైన ఒత్తిడి రాజేసి ప్రకంపనలకు కారణమవుతున్నాయని భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారీ నీటి నిల్వ ప్రాజెక్టులు, గనుల తవ్వకాలతో పాటు నానాటికీ పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, భూతాపం, అడవుల విధ్వంసం, నాగరికత పేరిట నిర్మిస్తున్న ఆకాశహర్మ్యాలు ప్రకృతి వినాశనానికి కారణమౌతున్నాయి. సముద్ర మట్టాలు పెరగడానికి, భూమి లోపలి పొరలను బలహీనపర్చడానికి దారితీసే ముప్పును వేగవంతం చేస్తున్నాయి. బలహీనమైన కట్టడాలు, బహుళ అంతస్తుల భవనాలు ఈ ముప్పు నుంచి బయటపడే మార్గాలను మూసేస్తున్నాయి.

'భూమాతకు గర్భశోక భారం%ొ%భూకంపం' అంటారో కవి. ప్రకృతి వైపరీత్యాల నుంచి బయటపడటానికి సంసిద్ధత కీలకం. అటువంటి శోకభారాన్ని అనుభవిస్తోన్న మయన్మార్ ప్రజలకు 'మనమందరం ఒక తాటిపై నిలబడి, ఈ విలయాన్నుంచి బయటపడి భవిష్యత్తును పునర్నిర్మించుకోవాల్సి వుందని' ఆ దేశ ప్రధాని మ%ం%ష్లన్ విన్ పిలుపునిచ్చారు. సాయపడే ప్రతి చేయి, ప్రతి చిన్న కార్యాచరణ కూడా ఈ సమయంలో ఎంతో విలువైనవి. ప్రపంచమంతా తమ ఔదార్యం చూపాల్సిన సమయమిది. వయనాడ్ విలయం కేరళను కుదిపేసినప్పుడు%ొ% ఆ ప్రభుత్వం చేపట్టిన అత్యవసర చర్యలతో పాటు%ొ% ప్రపంచవ్యాప్తంగా మేమున్నామంటూ ఆపన్న హస్తం అందించారు. అదే ఓదార్పు, అలాంటి భరోసా నేడు మయన్మార్‌కు అవసరం. ప్రకృతి వైపరీత్యాలను మనం ఆపలేము. కానీ, జ్ఞానంతో మనల్ని మనం ఆయుధం చేసుకోవచ్చు. తగినంత సంసిద్ధత వుంటే%ొ% చాలామంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదు. మయన్మార్‌కు గతంలో భూకంపాలను చవిచూసిన చరిత్ర వున్నప్పటికీ, తగిన సంసిద్ధత లేకపోవడం, పేలవమైన నిర్మాణాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, తగినంత అవగాహన లేకపోవడం కూడా ఇంత భారీ నష్టానికి కారణమైంది. స్థానిక ప్రభుత్వం అంతర్జాతీయ సమాజం సహకారంతో మయన్మార్‌ను పునర్మిర్మించాలి. ప్రకృతి మళ్లీ దాడి చేసినప్పుడు%ొ% ప్రజలను రక్షించగల సామర్థ్యం, సంసిద్ధతను మయన్మార్ ఏర్పరచుకోవాలి.

# మయన్మార్ భూకంప మృతులు 2056

**నమాజ్ చేస్తూ 700మందికిపైగా ముస్లిముల మృతి**

**మరో 270మంది గల్లంతు**

**వారం రోజులు సంతాపదినాలు ప్రకటించిన ప్రభుత్వం**

మాండలే : పలు మృత దేహాలను శిథిలాల నుండి వెలికితీయడంతో ఇప్పటివరకు మయన్మార్ భూకంప మృతుల సంఖ్య 2056కి చేరిందని ఆ దేశ సైనిక ప్రభుత్వం ప్రకటించింది. ఇక శిథిలాల్లో చిక్కుకున్నవారు జీవించి వుండే అవకాశాలు లేవని భావిస్తున్నారు. 270మందికి పైగా గల్లంతయ్యారని, 3,900 మంది వరకు గాయపడ్డారని ప్రభుత్వ ప్రతినిధి మేజర్ జనరల్ జా మిన్ మీడియాకు తెలిపారు. దేశాన్ని అతలాకుతలం చేసిన భూకంపం భారీ నష్టాన్ని కలిగించిన నేపథ్యంలో వారం రోజులు సంతాప దినాలను మయన్మార్ సోమవారం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ వరకు జాతీయ పతాకాలను అవనతం చేస్తారని జుంటా ఒక ప్రకటనలో తెలిపింది. పరిస్థితులు చాలా దయనీయంగా వున్నాయని మాండలేలోని ఒక మసీదు చీఫ్ అడ్మినిస్ట్రేటర్ వ్యాఖ్యానించారు. ప్రకంపనలు కొనసాగుతుండడంతో ప్రజలు వరుసగా మూడో రోజూ వీధుల్లోనే మకాం వేశారు. బ్యాంకాక్‌లో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మయన్మార్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా వరకు తెగిపోవడంతో పూర్తి సమాచారం అందడం లేదని భావిస్తున్నారు. వెయ్యి పడకల ఆస్పత్రి కూలిపోవడంతో వెలుపలనే ఆస్పత్రిని ఏర్పాటు చేసి వందలాదిమంది రోగులకు చికిత్సనందిస్తున్నారు.

**80 లక్షల డాలర్లు అవసరం : డబ్ల్యుహెచ్‌ఒ**

వచ్చే నెల రోజుల్లో అంటు వ్యాధులు చెలరేగకుండా నివారించేందుకు, ప్రాణాలను కాపాడే అత్యవసర సాయంగా తక్షణమే 80 లక్షల డాలర్లు కావాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. బాధితులకు సాయమందించేందుకు 10కోట్ల డాలర్లుకు పైగా మొత్తాలను సమకూర్చుకోవాల్సి వుందని అంతర్జాతీయ రెడ్ క్రాస్ సమాఖ్య, రెడ్ క్రీసెంట్ సొసైటీ పిలుపునిచ్చాయి.

ప్రార్థనలు చేస్తూనే%ొ. %మయన్మార్ భూకంపంలో 700మందికి పైగా ముస్లిములు మృత్యువాత పడ్డారని మయన్మార్ ముస్లిం సంస్థ సోమవారం ప్రకటించింది. రంజాన్ మాసంలో శుక్రవారం ప్రార్థనలు చేసే సమయం కావడంతో వీరందరూ ప్రార్థనలు చేస్తూనే భూ సమాధి అయ్యారని తెలిపింది. మసీదుల్లో చనిపోయిన ఈ 700మందీ ప్రభుత్వం ప్రకటించిన 2056మంది జాబితాలో వున్నారా? లేదా? అనే విషయం వెంటనే తెలియరాలేదు. దాదాపు 60 మసీదులు పూర్తిగా నాశనం కావడమో లేదా కూలిపోవడమో జరిగింది. భూకంపం సమయంలో పలు మసీదులు కూలిపోతున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. చాలావరకు మసీదులన్నీ బాగా పాతబడిన భవనాలేనని, అందువల్ల భూకంప ధాటికి తట్టుకోలేక పోయాయని ముస్లిం ఆర్గనైజేషన్ స్ప్రింగ్ రివల్యూషన్ మయన్మార్ ముస్లిం నెట్‌వర్క్‌కి చెందిన స్టీరింగ్ కమిటీ సభ్యుడు తున్ కియా చెప్పారు.

**శిథిలాల నుండి సజీవంగా గర్భవతి..!**

మూడు రోజుల అనంతరం సహాయక సిబ్బంది ఓ గర్భిణిని సజీవంగా శిథిలాల కింది నుంచి బయటకు తెచ్చారు. మాండలేలోని గ్రేట్‌వాల్ హోటల్ శిథిలాల నుంచి ఆమెను బయటకు తీసినట్లు అధికారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారు సజీవంగా ఉండొచ్చనే ఆశతో అనేకమంది ఉత్త చేతులతోనే శిథిలాలను తొలగిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. శిథిలాలను పూర్తిగా తొలగించడానికి కనీసం రెండు నెలల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మృతదేహాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఎన్నో ఇబ్బందుల మధ్య సహాయకచర్యలు కొనసాగుతున్నాయి.. శిథిలాల కింద చిక్కుకుపోయినవారిని రక్షించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.



# పేదల అభ్యున్నతికి బాట

(మొదటి పేజీ తరువాయి)

1.70 లక్షల కుటుంబాలను విశ్లేషించి, తుది జాబితాలో 28 లక్షల కుటుంబాలను ఎంపిక చేశారు' అని పవన్ కల్యాణ్ వెల్లడించారు. 'గత ప్రభుత్వ తీరుతో భవన నిర్మాణ కార్మికులు అధికారికంగా 34 మంది, అనధికారికంగా 100 మంది వరకు చనిపోయారు. వారిని నాటి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసింది. ప్రస్తుత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను వేదికపై కూర్చోబెట్టి, మీ కష్టాలేంటని అడుగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాలకు ఉన్న తేడా అది. సీఎం చిన్నస్థాయి నుంచి వచ్చారు. ఆయన ఊరిలో నీళ్లు లేవని, రోడ్లు కూడా ఉండేవి కావని మంత్రివర్గ సమావేశంలో చెబుతుంటారు. ఊరంతా తలా ఎడ్ల బండితో మట్టి తెచ్చి రోడ్డులా వేస్తే, బస్సు వస్తుందని చెప్పి.. టీనేజ్ వయసులోనే నాయకత్వ లక్షణాలతో ఆయన పనిచేశారు. దేశం మొత్తం ప్రధాని మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధించేలా ముందుకు సాగుతుండగా, ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్వర్ణాంధ్ర రూపుదిద్దుకుంటోంది' అని వివరించారు.

'మన వద్ద సత్తా లేనప్పుడు, ప్రజలకు ఉపయోగపడే సత్తా, ప్రతిభ, బలం, సమర్థత, తెలివితేటలు ఓ నాయకుడి వద్ద ఉంటే, ఓట్లు చీలకుండా ఆయనకు మద్దతిస్తే.. అది ప్రజలకు బలమవుతుందని 2014 నుంచి చంద్రబాబుకు మద్దతుగా నిలిచా. ఆయనే నేడు అధికారంలో లేకపోయి ఉంటే పీ-4 ఉండేది కాదు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని బయటపడేసే శక్తి ఎవరికీ సరిపోయేది కాదు. అందుకే 2024లో ఆయనకు బలంగా మద్దతుగా ఉన్నా. ప్రజలంతా మాకు అండగా నిలబడి ఘన విజయం అందించారు' అని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు.

# పేదరికం లేని సమాజమే

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు సందర్భంగా ఎంచుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ, 'ఉగాది రోజున ఏ పని ప్రారంభించినా జయప్రదమవుతుంది. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే పవన్ కల్యాణ్ వంటి మిత్రుడు ప్రభుత్వంలో ఉండడం సువర్ణావకాశం. ఇక్కడ అందరినీ చూశాక ఓ నమ్మకం వచ్చింది. పీ4 అమలు మాటలతో అయ్యేది కాదు. మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సిద్ధపడాలి. డబ్బులు సంపాదించిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు ముందుకురావాలి. అందరం సమష్టిగా పనిచేయాలి. ఇది చేయగలిగే జీవితం సార్థకం అవుతుంది' అని పిలుపునిచ్చారు.

**నాలుగేళ్లలో ఆదర్శంగా అమరావతి**

అమరావతి నాలుగేళ్ల తర్వాత ప్రపంచంలోనే ఆదర్శవంతమైన రాజధానిగా తయారవుతుందని, దేశ, విదేశాల నుంచి ఎందరో వస్తారని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. 'రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా కేంద్ర సహకారంతో చేపడుతున్న పనులు సత్ఫలితాలిస్తున్నాయి. కళ తప్పిన అమరావతిని గాడిలో పెడుతున్నాం. పోలవరాన్ని 2027కు పూర్తి చేస్తున్నాం. విశాఖపట్నానికి రైల్వే జోన్ వచ్చింది. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అన్న మన సెంటిమెంట్ ప్రాజెక్టుకు కేంద్రం నిధులిస్తోంది. మీరు గెలిపించిన సీట్లు ఇందుకు సంజీవనిగా పని చేశాయి' అని చంద్రబాబు గుర్తుచేశారు.

**ప్రపంచమే ఆచరించే పరిస్థితి**

'స్వర్ణాంధ్రప్రదేశ్‌కు పీ4-జీరో పావర్టీ ఒక ఆయుధం. ఇప్పటి వరకు నేను అనుకున్న ఏ ప్రణాళికా విఫలం కాలేదు. పీ4కు పకడ్బందీగా ఆలోచించాం. ఆగస్టు 15 నాటికి దీనికొక రూపం తీసుకొస్తాం. వచ్చే ఉగాది నాడు దీని ప్రగతిని ప్రజల ముందు పెడతాం. మార్గదర్శకులు అందరూ సమాజం వల్ల పైకి వస్తున్నారు. వారికి సమాజం పట్ల బాధ్యత ఉంది. మేఘా సంస్థ అధినేత కృష్ణారెడ్డి తన సొంత మండలాన్ని దత్తత తీసుకున్నారు. ఎవరికి వారు శక్తి మేరకు గ్రామాన్ని, కుటుంబాన్ని తీసుకోవచ్చు. 2029 నాటికి సమాజం జీరో పావర్టీకి రావాలి. మార్గదర్శకులకు అప్పగించిన బంగారు కుటుంబాలన్నీ పేదరికం నుంచి బయటకు రావాలి. బాగా పనిచేసిన వారికి ఏటా అవార్డులు ఇచ్చి సన్మానిస్తాం. ప్రభుత్వమిచ్చే గుర్తింపు డబ్బులతో రాదు. రేపటి నుంచి ఆన్‌లైన్‌లో నమోదు ఉంటుంది. టాప్ 10%, కిందనున్న 20% జనాభాను గుర్తించి, వారిని ఓ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకొచ్చి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం. ఇది విజయవంతమైతే ప్రపంచమే ఆచరించే పరిస్థితి వస్తుంది' అని వివరించారు.

**డబ్బులు వెంట తీసుకువెళ్లలేం..**

'డబ్బున్న వారు దాన్ని ఎలా కాపాడుకోవాలనే ఒత్తిడికి గురవుతున్నారు. చనిపోయిన తర్వాత సంపాదించిందేదీ తీసుకెళ్లలేరు. పేదల జీవితాల్లో వెలుగులు తేగలిగితే దానివల్ల వచ్చే గౌరవం, తృప్తి ఏ పనితోనూ రాదు. మీ డబ్బులు అడగడం లేదు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఏం చేయాలో చేద్దాం. ప్రభుత్వం తరఫున అందరికీ పథకాలిస్తాం. వాళ్ల ఆదాయం పెంచి, కెరీర్ రూపకల్పన చేసే బాధ్యత మార్గదర్శకులు తీసుకోవాలి. నేను గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ధనవంతుడు. ఇలాంటి వారు సమాజానికి సేవ చేయాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రజల జీవితాల్లో మార్పు కోసమే..**

'తెల్లవారితే చాలు, ఏం చేస్తే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందో ఆలోచిస్తాను. రాత్రి పడుకునేటప్పుడూ ఈ రోజు ఏం చేశాను, ఎంత మేలు జరిగిందని ఆలోచిస్తాను. నేను ఏ తప్పూ చేయలేదు. భవిష్యత్తులోనూ చేయను. రాజకీయాల ద్వారా నా కుటుంబానికి జీవనోపాధి ఉండకూడదని హెరిటేజ్ సంస్థను స్థాపించాను. కుటుంబానికి ఆర్థిక స్వావలంబన ఉన్నప్పుడు ధైర్యంగా ముందుకు వెళ్లగలుగుతాం. జెండా మోసే కార్యకర్త చనిపోతే వాళ్ల పిల్లలను ఆదుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్టు పెట్టాం. ఇక్కడ బాగా చదువుకుని ఎంతో మంది స్థిరపడ్డారంటే తెదేపా కుటుంబసభ్యుల కోసం నేను చూపించిన చొరవ అది" అని చంద్రబాబు వివరించారు.

శాయాజీరావు అనే బరోడా రాజు.. అంబేడ్కర్ మేధాశక్తిని గుర్తించి ఆయనకు అండగా నిలిచారు. ఆర్థిక సహాయం చేశారు. ఆనక న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా, భారత రాజ్యాంగాన్ని రాసిన మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎదుగుదలకు శాయాజీరావు సహాయం కారణమైంది. మూఢనమ్మకాలు అలుముకున్న రోజుల్లో రామేశ్వరంలో శివసుబ్రమణ్యం అయ్యర్ అనే వ్యక్తి అబ్దుల్ కలాంకు మార్గదర్శనం చేశారు. శిష్యుడిగా ఆదరించారు. తర్వాత కలాం క్షిపణి నిపుణుడిగా, రాష్ట్రపతిగా ఎదిగారు. తన ఉన్నతికి అయ్యర్ సాయం ఎంతో ఉందని ఆత్మకథ 'వింగ్స్ ఆఫ్ ఫైర్'లో కలాం రాసుకున్నారు. స్వామి వివేకానంద జ్ఞానబోధ ద్వారా ప్రపంచాన్ని మెప్పించారంటే, ఆయన వెనక రామకృష్ణ పరమహంస అనే గురువు ఉన్నారు.

## హైదరాబాద్-విజయవాడ రహదారిపై టోల్ ఛార్జీల తగ్గింపు!

కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్‌లో నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద కొత్త టోల్ రుసుములు అమలులోకి వస్తాయి.

**ఎలాంటి వాహనాలకు ఎంత తగ్గింపు?**

ఈ మార్గంలో రకరకాల వాహనాలకు టోల్ రుసుములను తగ్గించారు. ముఖ్యంగా లైట్ మోటారు వాహనాలు, బస్సులు, లారీలు, వాణిజ్య రవాణా వాహనాలకు భారీగా తగ్గింపు లభిస్తోంది. పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ?80, ఇరువైపులా ?115, లైట్ కమర్షియల్ వాహనాలు, మినీ బస్సులు ,ఒకవైపు ?125, ఇరువైపులా ?190 బస్సులు, ట్రక్కులు (2 యాక్సిల్), ఒకవైపు ?265, ఇరువైపులా ?395, వాణిజ్య రవాణా వాహనాలు (3 యాక్సిల్), ఒకవైపు ?290, ఇరువైపులా ?435 కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద, కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ?120, ఇరువైపులా ?180, లైట్ కమర్షియల్ వాహనాలు ఒకవైపు ?195, ఇరువైపులా ?295 బస్సులు, ట్రక్కులు (2 యాక్సిల్) ఒకవైపు ?410, ఇరువైపులా ?615 వాణిజ్య రవాణా వాహనాలు (3 యాక్సిల్) ఒకవైపు ?450, ఇరువైపులా ?675 చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ?105, ఇరువైపులా ?155, లైట్ కమర్షియల్ వాహనాలు ఒకవైపు ?165, ఇరువైపులా ?250 బస్సులు, ట్రక్కులు (2 యాక్సిల్), ఒకవైపు ?350, ఇరువైపులా ?520, వాణిజ్య రవాణా వాహనాలు (3 యాక్సిల్) ఒకవైపు ?380, ఇరువైపులా ?570 ఇప్పటికే ప్రయాణికుల నుంచి డిమాండ్ పెరిగిన నేపథ్యంలో, టోల్ రుసుములను మరింత తగ్గించే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రోడ్డు అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నందున, భవిష్యత్తులో మరిన్ని మార్పులు రావొచ్చు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ప్రయాణికులకు ఇది నిజంగా గొప్ప వార్త. టోల్ ఛార్జీల తగ్గింపుతో ప్రయాణానికి సంబంధించిన ఖర్చులు తగ్గనున్నాయి. ప్రత్యేకంగా, లారీలు, బస్సులు, వాణిజ్య రవాణా వాహనాలపై ఈ తగ్గింపుతో రవాణా వ్యయాలు తగ్గి, మార్కెట్‌లో సరుకుల ధరలపైనా ప్రాముఖ్యత కలిగిన ప్రభావం ఉండొచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ఈ తగ్గింపు ధరలు వచ్చే ఏడాది మార్చి 31, 2026 వరకు అమల్లో ఉంటాయి. అంటే, దాదాపు ఒక సంవత్సరం పాటు ప్రయాణికులు ఈ తగ్గింపు ధరల ప్రయోజనాన్ని పొందవచ్చు.

## ఆస్తి పన్ను బకాయిలపై రాయితీ..
## నేటితో ముగియనున్న గడువు

మున్సిపల్ అధికారులు భారీ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.

**మరో రూ.15 కోట్లు వసూలవుతుందని అంచనా**

కాగా, మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లు రికార్డుస్థాయికి చేరాయి. గతంలో ఎన్నడూలేనంతగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.478.63 కోట్లు వసూలైంది. సోమవారం వరకు గడువుండడంతో మరో రూ.15 కోట్లు వసూలవుతుందని అంచనా వేస్తున్నారు. జీవీఎంసీ చరిత్రలో ఇదే అత్యధిక వసూలని రెవెన్యూశాఖ అధికారులు పేర్కొనడం విశేషం.

## ముంబై ఆసుపత్రికి కొడాలి నాని

అయ్యారు. పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు ఆయనను తీసుకుని సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో ముంబైకు తరలించారు. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రిలో జీర్ణకోస సంబంధిత వ్యాధితో అడ్మిట్ అయ్యారు ఆయనకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ పూడుకుపోయినట్లు ప్రచారం జరుగుతోంది. మాజీ సీఎం జగన్.. హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన సమయంలో ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిపై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ప్రయత్నాలు ఫలించలేదు. ఈ స్థితిలో ఆయనను వెంటనే ఎయిర్ అంబులెన్స్‌లో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తరలించారు.

## విశాఖలో మంత్రి నారా లోకేష్
# 60వ రోజు ప్రజాదర్బార్

**మంత్రి లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు - అర్జీల త్వరితగతిన పరిష్కారానికి మంత్రి హామీ**





**విశాఖపట్నం మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్(డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్ తో జరిగిన అగ్రిమెంట అమలుచేయకపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్ ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ డీటీగా పనిచేసి రిటైర్డ్ అయినప్పటికీ ఏఎస్ఆర్ జిల్లా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏలో పనిచేస్తూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న టి.అప్పారావు, ఈశ్వర్ రావులను తొలగించి అర్హులను నియమించాలని పాడేరుకు చెందిన ఎన్.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. కార్పెంటర్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాము విశాఖ పెందుర్తిలోని సుజాత నగర్ టీచర్స్ లేఅవుట్ లో 150 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, అయితే సదరు స్థలాన్ని అబిత్ రాజు అనే వ్యక్తి దౌర్జన్యం చేసి ఆక్రమించారని ఆర్.లక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారుల నుంచి తమ స్థలాన్ని కాపాడాలని విన్నవించారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## భక్తిశ్రద్ధలతో
## రంజాన్ పండుగ...

**ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు**
**నెలరోజుల ఉపవాస దీక్ష**



**అమరావతి మార్చి31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్ర రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం సౌదీలో నెలవంక కనబడడంతో సోమవారం రంజాన్ పండుగ చేసేందుకు పిలుపునిచ్చారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాసాలు చేసి భగవంతుని సేవలో నిమగ్నమై రంజాన్ జరుపుకుంటారు. తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పాటు ఆనందంగా జరుపుకునే ఈ కార్యక్రమంలో ఉదయం దర్గాకు వెళ్లి నమాజ్ చేశారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధికి ప్రజలు సహకరించాలి
## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్




**విశాఖపట్నం మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని, రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వారందరికీ న్యాయం చేయడం జరుగుతుందని రాష్ట్ర విద్యా మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. సోమవారం సాయంత్రం అచ్యుతాపురం జంక్షన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అచ్చుతాపురం నుండి అనకాపల్లి నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులను శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో (7వ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా తీర్పు వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వెయ్యి రూపాయలు పెన్షన్ పెంపుదల అమలుచేసి నాలుగు వేల రూపాయలు పెన్షన్ అందచేయడం జరిగిందన్నారు. అన్నా క్యాంటీన్, ఉచిత గ్యాస్ పంపిణీ అమలు చేస్తున్నామని, త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ సమయంలో రోడ్లకు నిధులు మంజూరు చేయకపోవడం వల్ల గుంతల మయమయ్యాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టి రహదారులను బాగు చేయడం జరిగిందన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అచ్చుతాపురం నుండి అనకాపల్లి రోడ్డును నాలుగు వరసల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన ప్రజలందరికీ న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుందని, పరిశ్రమలు రావడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఉద్యోగాలు అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రధానమంత్రి సహకారంతో ఎన్టిపిసి గ్రీన్ పార్క్ మొదలైన పరిశ్రమలు స్థాపించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పార్టీలకు చెందిన కార్యకర్తలందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని, గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని, క్రమశిక్షణతో మెలగాలని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ అచ్చుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు ఈ పారిశ్రామిక ప్రాంతానికి ఎంతో కీలకమని తెలిపారు. రోడ్డు విస్తరణ జరగకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. భవిష్యత్తులో ఆర్సి మిట్టల్, హైడ్రోజన్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పరిశ్రమలు నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్లు విస్తరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పరిశ్రమల ద్వారా రెండు లక్షల మంది ఉపాధి పొందుతున్నారని, భవిష్యత్తులో ఐదు లక్షల కోట్లు రూపాయల పెట్టుబడులతో స్థాపించబోయే పరిశ్రమల ద్వారా నాలుగు లక్షల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ సుమారు 14 కిలోమీటర్ల రోడ్డును 243 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించడం జరుగుతుందన్నారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రోడ్డు విస్తరణ ద్వారా ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పనులు మంజూరులో సహకరించిన మంత్రులు, శాసనసభ్యులు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పనులు పూర్తి చేయుటకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాస రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, ఇతర నాయకులు, అధికారులు హాజరయ్యారు.













తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

మంగళవారం 01 ఏప్రిల్ 2025

## సుబ్బాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న అయితాబత్తుల

అమలాపురం, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఉగాది పర్వదినాన శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు గారు, ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామినాయుడు గారు ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి గారు,మాజీ %ఓజ్ఞ్ఛ% శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి గారు, పుల్లయ్య నాయుడు గారు, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు గారు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గా గారు,యెడిద శ్రీను గారు, పిండి రాజా గారు, నల్లా మల్లిబాబు గారు, నల్లా చిట్టి గారు, కంచిపల్లి అబ్బులు గారు, భాస్కర్ల రవితేజ గారు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మలబార్ గోల్డ్ షాప్ ప్రారోంభత్సవంలో ఎమ్మెల్యే అయితాబత్తుల

అమలాపురం, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



మలబార్ గోల్డ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు గారు, ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామినాయుడు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గా, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, అమలాపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు మల్లుల పొల్లయ్య గారు, నల్లా మల్లిబాబు, కంచిపల్లి అబ్బులు, పాల్గొన్నారు.

## ఇంటిలిజెన్స్ ఎస్ఐ రామకృష్ణకు బిజెపి అభినందనలు



అమలాపురం, మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అమలాపురం టౌన్ ఇంటలిజెన్సీ సబ్ ఇన్స్పెక్టర్ గుబ్బల రామకృష్ణ ఉద్యోగ విరమణ కార్యక్రమం సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ దంపతులను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, రాష్ట్ర ఆర్టిఐ సెల్ కన్వీనర్ ఎల్లమెల్లి నాగ సుధా, అంబాజీపేట మండల ప్రధాన కార్యదర్శి, పంచాయితీ బోర్డు మెంబర్ పేరాబత్తుల సుబ్బారావు సత్కరించి అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చేతులమీదుగా కళారత్న పురస్కారం అందుకున్న ప్రతాప్

సఖినేటిపల్లి మార్చి 31(తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించే కళారత్న (హంస) పురస్కారాన్ని ప్రముఖ కవి, రచయిత , సాహితీవేత్త , శ్రీ శ్రీ కళావేదిక సి.ఈ.ఓ డా. కత్తిమండ ప్రతాప్ రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు చేతులమీదుగా అందుకున్నారు . విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రభుత్వ ఉగాది వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కత్తిమండ ప్రతాప్ కళారత్న అవార్డుతో పాటు 50 వేలు రూపాయలు నగదు మరియు హంస జ్ఞాపిక , ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు . తెలుగు భాషాభివృద్ధికి , సాహిత్యానికి , తెలుగు కవిత్వానికి చేస్తున్న కృషి కి గాను ప్రతాప్ ను కళారత్న పురస్కారానికి ఎంపిక చేసారు .ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రచురించిన తెలుగు కీర్తి శిఖరం ఎన్టీఆర్ పుసకాన్ని చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు .సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ దుష్వాలువతో సత్కరించారు .సాహితీవేత్తగా కత్తిమండ ప్రతాప్ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సాహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తున్నారు . నెల నెలా ఒక్కో జిల్లా ప్రాతిపదికన జాతీయ స్థాయి లో ఇప్పటివరకు 146 జాతీయ శతాధిక కవి సమ్మేళనాలు , సాహిత్య సదస్సులు నిర్వహించారు . తిరుపతిలో 48 గంటలపాటు నాన్ స్టాప్ గా సాహితీ బ్రహ్మోత్సవాలు నిర్వహించి పలు వరల్డ్ రికార్డ్స్ కైవసం చేసుకున్నారు . తాడేపల్లి గూడెం , మంచిర్యాల , అంతర్వేది లలో కూడా నాన్ స్టాప్ గా ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరలు , ప్రపంచ కవితోత్సవాలు వంటి నిరవధిక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి కొత్త చరిత్ర సృష్టించారు . ప్రతాప్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో కన్నడ , తెలుగు కవితా గోష్టి నిర్వహించారు. డిల్లీలో తెలుగు దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఆయన రాసిన మట్టి రాతలు కవిత్వం గతంలో ఎంతో విశేష ప్రాచుర్యం పొందింది . గల్ఫ్ కథలు పేరిట గల్ఫ్ ఏజంటు మోసాలు , గల్ఫ్ కష్టాలు పై ఒక పరిశోధనాత్మకమైన చిటారు కొమ్మన మిటాయి పొట్లం కథల సంపుటిని దుబాయి దేశంలో ఆవిష్కరణ చేసి మంచి పేరు సంపాదించారు . అదే విధంగా ఇటీవల ట్రాన్స్ జెండర్స్ పై అతడు –ఆమె పేరిట ప్రత్యేకమైన నవల రాసారు .అది విశేషంగా పాఠకులను ఆకట్టుకుని ప్రస్తుతం కన్నడంలో కూడా అనువదించబడుతుంది .ప్రతాప్ ఇప్పటివరకు తొమ్మిది కవితాసంపుటాలు, నాలుగు నవలలు , పద్నాలుగు నాటకాలు , వివిధ పత్రికల్లో వేలాది వ్యాసాలూ రాసారు. దుబాయి , కువైట్ దేశాలలో కూడా సాహితీ అతిధిగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు . గతంలో సాహిత్య అకాడమీ సభ్యునిగా పనిచేశారు. ప్రతాప్ సాహిత్య, సాంస్కృతిక రంగంలో ఎన్నో పురస్కారాలు , బిరుదులు అందుకున్నారు .

## ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యా పంచాంగ శ్రవణం

అమలాపురం, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



శ్రీ విశ్వవసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారుఅనంతరం నియోజకవర్గ ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేదపండితులతో ప్రత్యేక పూజ నిర్వహించారు. ౧ ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామినాయుడు,రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మాజీ zptc అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరావు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గా, మాజీ amc చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణ, నడింపల్లి సుబ్బరాజు, గంధం శ్రీను, మంథా ఫణి కూటమి











## మంత్రి ఆనంకు వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవ ఆహ్వానం

ఆత్రేయపురం మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఈ ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆహ్వాన పత్రికను అందజేసారు. విజయవాడలోని మంత్రి కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి కళ్యాణోత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికతో పాటు స్వామి వారి చిత్ర పటం, ప్రసాదాలను అందజేశారు.

## ఆరుగురు విద్యార్థులను ఇంటికి చేర్చడంలో పోలీసుల చొరవ ప్రశంసనీయం

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తల్లిదండ్రులు బడికి వెళ్ళమని మందలించడంతో ఇల్లు వదిలి పారిపోయిన ఆరుగురు విద్యార్థులను జల్లెడ పట్టి వారిని పట్టుకుని ఇంటికి చేర్చడంలో పోలీసులు చొరవ ప్రశంసనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆలమూరు కండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24న ఇంటి నుంచి పారిపోయినప్పటికీ కుటుంబ సభ్యులు బంధుమిత్రుల వద్ద గాలించారని చివరగా ఈనెల 29న పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అయినప్పటికీ ఫిర్యాదు వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందన్నారు. హెూం శాఖా మంత్రి అనిత స్వయంగా జిల్లా ఎస్పీకి ఫోన్ చేస్తూ పిల్లలు ఆచూకీ కోసం వెంటాడారన్నారు. ఆలమూరు ఎస్సై కె.అశోక్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ తీసుకున్న చొరవ యావత్తు రాష్ట్రాన్ని ఆకట్టుకుందన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ విద్యార్థులను పట్టుకున్న పోలీసులను ప్రత్యేకంగా అభినందిస్తూ ట్విట్టర్లో పోస్ట్ పెట్టడం అభినందించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విద్యార్థుల కదలికలను సీసీ కెమెరాల ద్వారా పోలీసులు గుర్తించి ప్రాథమికంగా ఏ ఏ ప్రాంతానికి





వెళ్లారో ఆ దిశగా గాలింపు చర్యలు చేపట్టడం వల్ల ఇంత త్వరగా వారిని పట్టుకోగలిగారన్నారు. పోలీసులు చేసిన కృషి వల్ల విద్యార్థుల కుటుంబాలు ఆనందంగా ఉండటమే కాకుండా ప్రజలందరూ ప్రశంసలు అందిస్తున్నారన్నారు. ఆలమూరు పోలీస్ స్టేషన్ వద్ద సిఐ విద్యాసాగర్, ఎస్ఐ అశోక్ లకు స్థానిక కుటమి నాయకుల ఆద్వర్యంలో చిరు సత్కారాన్ని నిర్వహించారు. వారిరువురిని శాలువాలు, పూలమాలతో సత్కరించి ప్రశంసలు అందించారు. ఎమ్మెల్యే సత్యానందరావుతో పాటు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కె.వి సత్యనారాయణ రెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు వీరిని సత్కరించిన వారిలో ఉన్నారు.

**విద్యార్థుల కుటుంబాలను పరామర్శ**

ఇదిలా ఉండగా ఇంటి నుంచి పారిపోయిన ఆరుగురు విద్యార్థుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారి ఇంటికి పరామర్శించారు. ఆ విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా బడికి వెళ్తూ మంచి భవిష్యత్తు సాధించాలని వారికి సూచించారు. అలాగే ఆ విద్యార్థులకు దుస్తులు,పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలోనూ టిడిపి,జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విశ్రాంత జిల్లా జడ్జి రాజా ప్రసాద్ మృతి

కాట్రేనికోన, మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కాట్రేనికోన లోని రామస్వామి తోటకు చెందిన విశ్రాంత జిల్లా న్యాయమూర్తి నల్లా రాజా ప్రసాద్ బాబా (70 సం) అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన అంత్యక్రియలను ఆదివారం రామస్వామితోటలో పూర్తి చేశారు .ఆయన గతంలో హైదరాబాద్ ,తెనాలి,భీమిలి ,గుడివాడ ,గుంటూరు విశాఖపట్నం తదితరచోట్ల న్యాయమూర్తిగా పనిచేశారు. ఆయన మృతిపై స్థానిక సర్పంచి గంటి వెంకట సుధాకర్, నల్లా నర్సింహ మూర్తి, జగడం బాలయోగి సివి రావు, హరికిషోర్,అప్పాజీ గ్రామస్తులు, తదితరులు సంతాపం తెలియజేశారు.

## "ఉగాది ప్రతిభా పురస్కారం 2025" స్వీకరించిన కవి "బాలార్జున"





అమలాపురం, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రభుత్వ ఉగాది వేడుకలలో కవి వ్యాసకర్త వ్యాఖ్యాత ప్రశంసా పత్రాల రచయిత తెలుగు భాష ఉపాధ్యాయులు బాలార్జున సత్యనారాయణ మాకే "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది ప్రతిభ పురస్కారం 2025" మరియు 'నగదు బహుమతి' స్వీకరించారు. అమలాపురం జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జరిగిన విశ్వావసు నామ ఉగాది వేడుకలలో ఈ పురస్కారం అందుకున్నారు. ఉగాది సంబరాలలో భాగంగా కవి సమ్మేళనంను తన వ్యాఖ్యానంతో అలరించారు. స్వయంగా రచించిన అమృత భాష కవితా పఠనం గావించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి బి.ఎల్.ఎన్.రాజకుమారి, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లయస్ బాల సరస్వతి మరియు జిల్లా అధికారులు బాలార్జునకు ఉగాది ప్రతిభ పురస్కారం 2025, ప్రశంసా పత్రం, అభినందన జ్ఞాపిక మరియు నగదు బహుమతిని అందించి పండిత దుశ్శాలువాతో సత్కరించారు. ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులలో సాహిత్య సాంస్కృతిక సౌరభాలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ భాషా అభ్యున్నతికి భాషా వికాసానికి తెలుగు భాషోపాధ్యాయుడుగానే కాకుండా కవిత్వం ద్వారా సామాజిక రుగ్మతలపై కలంతో తన గళంతో సమాజాన్ని చైతన్య పరుస్తూ, సామాజిక అంశాలపై తనదైన శైలిలో నూతన దృక్కోణంలో విశ్లేషణాత్మక వ్యాసాల రచయితగా,స్ఫూర్తిని రగిలించే వక్తగా, సభా కార్యక్రమాలను సమర్ధవంతంగా నడిపించే వ్యాఖ్యాతగా, విద్యార్థులకు నృత్యాలు, అభినయాలు,నాటికలు, మహనీయుల పాత్రధారణలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల దర్శకుడిగా తెలుగు భాషావికాసానికి కృషి చేస్తూ జాతీయ సాహితీ, కవి సమ్మేళనాలలో తన ప్రతిభను చాటుతూ అనేక కవితా సత్కారాలను స్వీకరించి , నూట అరవై ఎనిమిదికి పైగా ప్రశంసా పత్రాలను రచించిన రచయితగా,పలు కవితా పోటీలలో ఉత్తమ విజేతగా తన ప్రతిభతో రాణిస్తున్నారు. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తూ శ్రీ శ్రీ కళావేదిక సియిఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో గత ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జాతీయస్థాయిలో తెలుగు భాషా దినోత్సవ సంబరాలు వివిధ రాష్ట్రాల నుండి 175 మంది కవులతో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించి సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలతో తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా అద్భుతంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉన్నతాధికారులచే ఉగాది పురస్కారం బాలార్జున అందుకోవడంపట్ల అమలాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జి.సూర్య ప్రకాశం ,అమలాపురం మండల విద్యాశాఖాధికారి యస్.దుర్గాదేవి ,పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ , జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ,జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్ధసారధి జాతీయ సభ్యులు పలువురు సాహితీవేత్తలు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## సత్తెమ్మ తల్లిని దర్శించుకున్న మెట్ల రమణబాబు



అమలాపురం, మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కొమ్మరగిరిపట్టణం, ఆకుల వారి వీధి లో వేంవేచి ఉన్న శ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారి దివ్య దర్శనం చేసుకొని, ప్రసాదం స్వీకరించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, పత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు మెట్ల రమణబాబు... ఈ కార్యక్రమం అల్లవరం మండల అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, శ్రీ సుబ్బాలమ్మ అభివృద్ధి కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు మరియు గ్రామ సభ్యులు కొమ్మూరి సత్తిబాబు, గునిశెట్టి రోహిణి కుమార్, ఆకుల చంటి, ఆకుల మామాజీ, సంగీతం తాతాజీ, గిడుగు భాస్కరరావు, ఆకుల మధు, ఆకుల రాము, నల్లా రాము, కుంపట్ల ఏడుకొండలు, ఆకుల బుల్లియ్య, కటికిరెడ్డి బాబి, ఆకుల అచ్చెయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు...

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
ఏప్రిల్ 01,
మంగళవారం 2025



# బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!

- 10నెలల్లోనే రాష్ట్రానికి రూ.8లక్షల కోట్ల పెట్టుబడులు
- ఏపి ఆర్థికాభివృద్ధిలో విశాఖ నగరం గుండెకాయ లాంటిది
- విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతాం
- దేశంలో 5వ అతిపెద్ద ఆర్థికనగరంగా విశాఖ మహానగరం
- తాజ్ - వరుణ్ బే శాండ్స్ హెూటల్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన






**విశాఖపట్నం, మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బ్రాండ్ “బాబు” తిరిగి వచ్చాడు%ో% దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది... ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము నిశ్చయించుకున్నాం. గత 10నెలల చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం, వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హెూటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేష్ తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్ వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఈరోజు ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగురాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లులు వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి.

**విశాఖలో ఐటి ద్వారా 5లక్షల ఉద్యోగాలు**

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు, 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబు నాయుడుని 53రోజులు జైలులో నిర్బంధించినపుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత అయిదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతోపాటు విశాఖప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. తమ అధినేత చంద్రబాబునాయుడు రామతీర్థం వెళ్తుంటే డంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు. ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటి హబ్ గా అభివృద్ధిచేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5ఏళ్లలో 50వేల హెూటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తికాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోందని అన్నారు.












**ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం**

విశాఖనగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో ?500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హెూటల్, గ్రేడ్ %ూ% ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం యొక్క స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని అన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్ 1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక లగ్జరీ హెూటల్ గా మాత్రమే కాకుండా భవిష్యత్తు ఔత్సాహికుల కోసం ఒక మంచి పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. యువ పారిశ్రామికవేత్తలు, %ఙ% నిపుణులు స్థాపించే స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడానికి ఆఫీస్ టవర్ ప్రత్యేక ప్రాంతాలను కలిగి ఉంటుందని అన్నారు. విశాఖ మహానగరం భారతదేశ భవిష్యత్తును నిర్దేశించే కొత్తతరం కంపెనీలకు కేంద్రబిందువుగా, ఆవిష్కరణల కేంద్రంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ, బిజినెస్ హబ్ గా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, పరిశ్రమలు అభివృద్ధి చెందగల డైనమిక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నామని చెప్పారు.

**స్నేహపూర్వక విధానాలతో పెరిగిన నమ్మకం**

ఆంధ్రప్రదేశ్ లో మేము తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్నాం. గత పది నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్, బిపిసిఎల్, టిసిఎస్, ఎన్టిపిసి, ఎల్ జి, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు ?8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 5 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకువచ్చాయి. ఈ పెట్టుబడులు మేం నిర్మిస్తున్న ప్రగతిశీల ఆంధ్రప్రదేశ్ కు నిదర్శనం. భారతదేశ మలిదశ ఆర్థికవృద్ధికి నాయకత్వం వహించేందుకు ప్రస్తుతం ఎపి సిద్ధంగా ఉంది. చంద్రబాబుగారి నేతృత్వంలో చేపడుతున్న స్నేహపూర్వక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల కారణంగా పరిశ్రమదారుల్లో నమ్మకం పెరగడమేగాక ఎపి భవిష్యత్తుపై ఆశలు చిగురించాయి. మా ప్రభుత్వంపై నమ్మకంతో విశాఖనగరాన్ని తమ తదుపరి పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకున్న తాజ్ - వరుణ్ గ్రూప్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేము మా ఎన్నికల మ్యానిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని రాష్ట్రప్రజలకు ధైర్యంగా వాగ్దానం చేసాం. ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రస్తుతం మేం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ప్రత్యక్ష ఉద్యోగం మరో నాలుగు పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక పునరుజ్జీవనం కోసం మేం అనుసరిస్తున్న వ్యాపార అనుకూల విధానాలు... ఎపిని ఆవిష్కరణల కేంద్రంగా, స్థిరమైన ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాయి.

ఈ క్రమంలో విశాఖపట్నం ఎపికి గుండెకాయగా నిలుస్తుంది. ఇది ప్రారంభం మాత్రమే... రాబోయే రోజుల్లో విశాఖను మరింత పచ్చదనంగా, సంపన్నవంతంగా, ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చి దిద్దేందుకు అందరం కలసికట్టుగా కృషిచేద్దామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.




**విశాఖకే మణిహారంగా తాజ్ %-%వరుణ్ బీచ్ శ్యాండ్స్**

హెరిటేజ్ గ్రూప్ ఎండి నారా భువనేశ్వరి మాట్లాడుతూ.... వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన నిర్మితం కానున్న తాజ్–వరుణ్ బే శ్యాండ్స్ హెూటల్ విశాఖనగరానికేగాక ఎపికే మణిహారంగా నిలువబోతోందని తెలిపారు. వరుణ్ గ్రూప్ అధినేత ప్రభుకిషోర్ టీమ్ వర్క్ తో ఈ కొత్తప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేస్తారని అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రభు కిషోర్ తమ కుటుంబానికి ఎల్లవేళలా మా కుటుంబంపై అప్యాయత కనబరుస్తూ మద్దతుగా నిలిచారు, ఆయన వండర్ ఫుల్, డిసిప్లెయిన్ ఎంటర్ ప్రెన్యూర్ అని అన్నారు. ఎంతఎత్తుకు ఎదిగినా హుందాగా నిరాడంబరమైన జీవనాన్ని సాగిస్తూ సంస్థను విజయపథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ప్రభుకిషోర్ విజయంవెనుక ఆయన భార్య లక్ష్మి పాత్ర కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్, ఎండి వరుణ్ దేవ్, డైరక్టర్ హర్ష, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, విశాఖ ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ, ఏసిఎ మాజీ చైర్మన్ గంగరాజు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ నుంచి మనం సాధించిన విజయాలు

# ప్రజల్లోకి తీసుకెళ్లండి...

- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం
- భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకుసాగాలి
- పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలం, ఆ తర్వాతే ఎవరైనా!
- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- 3సార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన



**అచ్యుతాపురం, మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని, పెన్షన్లు, అన్నక్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్ టిపిసి, బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాధలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళ్తాయని, ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అచ్యుతాపురంలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.... ఇటీవల నేను డిల్లీలో ఒక ఫంక్షన్ కు వెళ్లాను, అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. 5లక్షలు చేయలేకపోతున్నాం, కోటి సభ్యత్వాలు ఎలా చేశారని అడిగారు, ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్, యలమంచిలి నియోజకవర్గంలో 41వేలసభ్యత్వం చేసినందుకు అభినందనలని అన్నారు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు షఉ్యరిటీ %-% భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారివివరాలను ఆన్ లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నామని అన్నారు. టిడిపిలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం, ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం, కష్టపడి పార్టీకోసం పనిచేయండని కార్యకర్తలను కోరారు. ప్రస్తుత మన ప్రభుత్వం అయిదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడువిడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం, అధైర్యపడవద్దని చెప్పారు.

**అలకలు మాని పార్టీకోసం పనిచేయండి**

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి, మేనెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తిచేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతామన్నారు. పార్టీ కేడర్ అంతా ప్రతి 3నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్ తో కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందేనని, అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు.

**ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం**

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నామన్నారు. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్ బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారు, ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హెూంమంత్రి అనితపై కూడా 23కేసులు ఉన్నాయని అన్నారు. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు, ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి బాబు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు. పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈరోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు. కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి, పరిష్కరించుకొని ముందుకు సాగాలని అన్నారు.

**ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి**

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్, కేడర్ కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగా పరిష్కరించరించగలిగిన సమస్యలను స్థానికంగా పరిష్కరించేందుకు చొరవచూపాలి. మేనెల నుంచి ప్రతిరోజూ 300మందికి చొప్పున పార్టీ కేడర్ కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు అయింది. మరో రెండునెలల్లో మహానాడు నిర్వహించుకోబోతున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్ చార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడుకోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలని మంత్రి లోకేష్ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి లోకేష్ అభినందించారు. సభ్యత్వం, మన టిడిపి, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

**తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం**

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. వైకాపా సర్పంచ్ లతోపాటు 10శాతం వైసిపి వారు కూడా టిడిపి సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్ కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదు, ఆ సమస్యను పరిష్కరించండి. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించండి. ఉపాధి హామీ, నీరు–చెట్టు బిల్లులు చెల్లించండి, కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధి హామీ, నీరు–చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ కోరారు.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో మరో కీచక ఘటన

బాధితురాలి బంధువుల సమాచార మేరకు మధురవాడ వాంబేకాలనీ సమీపంలో ఉన్న ప్రైవేట్ స్కూల్లో వాంబేకాలనీకి చెందిన 5ఏళ్ల విద్యార్థిని ఎల్కేజీ చదువుతోంది. తండ్రి ఏసీ మెకానిక్, తల్లి ప్రైవేటు సంస్థలో ఉద్యోగం పని చేస్తూ భర్తకు చేదోడు వాదోడుగా ఉంటోంది. వీరికి 6ఏళ్ల బాబు, 5ఏళ్ల పాప ఉన్నారు. పాప సమీపంలో ఉన్న ప్రైవేటు స్కూల్లో ఎల్కేజీ చదువుతోంది. ఆదివారం రాత్రి 9గంటలు సమయంతో యూరిన్ కి వెళ్లేటప్పుడు నొప్పి వస్తోందని చిన్నారి చెప్పడంతో ఏమైందని తల్లి ఆరాతీసింది. బాత్ రూంలోకి తీసుకువెళ్లి అప్పుడు మాస్టర్ శుక్రవారం మధ్యాహ్నం అసభ్యకరంగా ప్రవర్తించి, ఇబ్బంది పెట్టినట్టు తనదైన శైలిలో తల్లికి చెప్పింది. పైగా బిస్కెట్లు, కాక్లైట్లు ఇచ్చి ఎవ్వరీ చెప్పవద్దని బెదిరించనట్టు బాలిక చెప్పినట్టు బాదిరాలు బందులువులు తెలిపారు. దీంతో ఉదయం 9గంటలకు పాఠశాల వద్దకు చేరుకుని ఇక్కడ పిటి మాస్టర్ గా పనిచేస్తున్న రామచంద్రరావు(27)కి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని పీఎంపాలెం సీఐ బాలకృష్ణ నేతృత్వంలోని ఫోక్సోకేసు నమోదు చేశారు. నిందితుడుది శ్రీకాకుళం జిల్లా, పొందూరు మండలం పిల్లలవలస వాసి కాగా ఆనందపురం మండంలో కల్లివానిపాలెం మాస్టర్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. బాలికను వైద్య పరీక్షలు నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తదుపరి విచారణ నిమిత్తం ఈ కేసును మహిళా పోలీసులకు అప్పగించారు.



## కాకినాడ పోర్టు నుంచి తెలంగాణ ప్రభుత్వం బియ్యం ఎగుమతులు






**కాకినాడ మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
తెలంగాణ ప్రభుత్వం ఫిలిప్పీన్స్ దేశానికి ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేసురేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. వాటిని కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతి చేస్తోంది. మొదటి విడతగా సోమవారం ఓ నౌక ద్వారా 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు సిద్ధం చేశారు .తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సోమవారం కాకినాడ విచ్చేశారు. నేరుగా పోర్టుకు చేరుకున్నారు. పోర్టులో ఎగుమతికి సిద్ధం చేసిన నౌకకు జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా అధికారులు ఆయనకు ప్రోటోకాల్ స్వాగతం పలికారు. పోర్టులో జరుగుతున్న ఇతర కార్యకలాపాలు అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం ఫిలిప్పీన్స్ తో బియ్యం ఎగుమతి కి ఒప్పందం చేసుకుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. మంత్రితో పాటు తెలంగాణకు చెందిన ఉన్నతాధికారులు కూడా విచ్చేసారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జ్ లతో నిరసన




**ఏలూరు మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా చేపట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నేడు ఏలూరు తంగెళ్ళమూడి వంతెన వద్ద ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి జాతీయ జెండా చేపట్టి నిరసన చేపట్టారు. ఈదుల్ ఫితర్ పండుగ నమాజ్ అనంతరం మసీదుల నుండి ర్యాలీగా బయలుదేరి వంతెన వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఎండి ఇస్మాయిల్ షరీఫ్, ఇలియాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుచుకుంటుందని అన్నారు. ముస్లింల వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర్లను స్థానం కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వారి బోర్డుల్లో ముస్లింలకు కూడా స్థానం కల్పిస్తారా అని నిలదీశారు. ఎవరికి కేటాయించిన సంస్థల్లో వారు ఉంటే ఆ సంస్థలకు, దేశానికి కూడా మేలు జరుగుతుంది అన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేయించి కేంద్రానికి పంపాలన్నారు. కూటమి ఎంపీలతో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కూటమిలో ఉన్న పార్టీలు ముస్లిం సమాజానికి ద్రోహం చేశారని భావించి భవిష్యత్తులో తగిన బుద్ధి కలిగే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శృంగవరప్పాడు వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం




**సఖినేటిపల్లి మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
శృంగవరప్పాడు గ్రామానికి చెందిన కటికిదల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం గల్ఫ్ లో ఉంటున్న కుమారుడు కటికిదల దిలీప్ అదే గ్రామంలోని మణికుమారి వృద్దుల ఆశ్రమం లో వృద్దులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు చిరంజీవి దిలీప్ కుమార్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞలు తెలిపారు.

## ఉమ్మడి కుటుంబాల ఆవశ్యకతను చాటిన 'బంధాల బరువెంత'

**నేటి సమాజానికి కనువిప్పు కలిగించిన సాంఘిక నాటిక ప్రదర్శన**
**అద్వితీయ నటన చూపిన సుబ్బారెడ్డి**



**అనపర్తి, మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



మానవ సంబంధాలకు విలువ లేకుండా పోతున్న నేటి రోజుల్లో ఉమ్మడి కుటుంబాల ఆవశ్యకతను చాటి చెబుతూ సందేశాత్మకంగా సాగిన బంధాల బరువెంత నాటిక అధ్యంతం ఆకట్టుకుంది. పొలమూరు డి ఎన్ ఆర్ గ్రౌండ్స్ లో శ్రీ శారదా కళానికేతన్ ఆధ్వర్యంలో సాంఘిక నాటిక ప్రదర్శన నిర్వహించారు. గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు తాడి సుబ్బారెడ్డి దర్శకత్వం లో చెలికాని వెంకట్రావు రచించిన ఈ నాటిక లో పాత్రధారులు తమ నటనతో అహుతులను రంజింపజేశారు.. ముఖ్యంగా పార్వతీశం పాత్రలో సుబ్బారెడ్డి నటన నాటికకి మరింత వన్నె తెచ్చింది. ఉమ్మడి కుటుంబంలో కొడుకులు, కోడళ్ళు, మనవలు తో ఆప్యాయంగా జీవించే ఒక ఉమ్మడి కుటుంబంలో చిన్న కోడలు ప్రవర్తన కారణంగా వారు కుటుంబాన్ని వీడి నగరానికి వెళ్లిపోవడం తో నాటిక ఆరంభమవుతుంది. ఈ క్రమంలో తండ్రికి అనారోగ్యం కలగడం, వ్యవసాయం లో నష్టాలు రావడం తో పెద్ద కొడుకు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నా, నగరంలో ఉన్న చిన్న కోడలు ఏ విధంగా సహాయం చేయకుండా మానవత్వం చూపకపోవడం వంటి సన్నివేశాలు కన్నీళ్లు పెట్టిస్తాయి. తమ్ముడు కష్టాల్లో ఉన్నాడని మరదలు చెప్పిన మాటలకు పొలం అమ్మి డబ్బులు సాయం చేసే అన్నయ్య, చిన్న కోడలు ప్రవర్తన చూసి బాధ పడి ఆమెకు బుద్ధి చెప్పే పాత్రలో ఆమె తండ్రి చేసిన ప్రయత్నం అందరూ కలిసి ఉండటం వల్ల మానవీయ బంధాలు మరింత బలపడతాయని సందేశాన్ని అందించింది నాటిక.. పార్వతీశం పాత్రలో తాడి సుబ్బారెడ్డి, పార్థసారథిగా చేవలి శ్రీనివాస్,జనార్దన్ గా కే. రామారెడ్డి, రైతుగా పి. శ్రీనివాసరావు, శివరావు గా సత్తిబాబు,సీతగా టి. శ్రీలేఖ, పావని గా ఎస్, సుజాత రెడ్డి తమ పాత్రలకు జీవం పోశారు. ప్రదర్శనను సొసైటీ మాజీ ఛైర్మెన్ సత్తి వీర రాఘవరెడ్డి, మల్లిడి నాగిరెడ్డి పర్యవేక్షించగా, తాడి శ్రీనివాస్ రెడ్డి, తాడి నాగిరెడ్డి, తాడి సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి కొండబాబు సహకారం అందించారు. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు.

## నర్సిపూడి - సంధిపూడి ఆర్ అండ్ బి రోడ్డుకు మహర్దశ

**రెండు పారల రోడ్డు నిర్మాణానికి రూ.5 కోట్లు**
**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ఆలమూరు మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



కొత్తపేట నియోజవర్గం ఆలమూరు మండలం నర్సిపూడి నుండి సంధిపూడి వరకు గల ఆర్ అండ్ బి రోడ్ కు మహర్దశ రానుంది. అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు ను పునః నిర్మించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రభుత్వానికి నివేదించడంతో ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కడియం-వెదురుమూడి రోడ్డులో గల 10 వ నెంబరు కిలోమీటరు రాయి(నర్సిపూడి) నుంచి 23.880 కిలోమీటరు రాయి(సంధిపూడి) వరకూ అంటే 13.88 కిలోమీటర్ల దూరంలో రెండు పొరలతో బిటి రోడ్డు నిర్మాణం చేపడతారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే నర్సిపూడి గ్రామస్తులతో పాటు నవాబుపేట, పెనికేరు, కలవచర్ల,కొత్తూరు సెంటర్, చింతలూరు, పెద్దపళ్ల,పినపళ్ళ,సంధిపూడి గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అంతేగాక కొత్తపేట, మండపేట, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాల ప్రయాణికులకు కూడా ఎంతో అనువుగా మారనుంది. త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేలా కార్యాచరణ

**ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ చర్చలు**



**విశాఖపట్నం మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సోమవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్ధనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్నిరాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి దేవాలయ పునః ఆగమన ప్రతిష్ట మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల.**




**సీతానగరం, మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
సీతానగరం మండలంలో ముగ్గల గ్రామంలో శ్రీ శ్రీ పాశాలమ్మ అమ్మవారి ఆలయ పునః ఆగమన ప్రతిష్ట మహోత్సవములో రాజానగరం శాసనసభ్యులు భక్తుల బలరామకృష్ణ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ప్రతిష్ఠా మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులకు ఉత్సవ కమిటీ సభ్యులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో ఉండాలని అమ్మవారి కృప ప్రతీ ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరుకొండలో ఘనంగా రంజాన్ వేడుకలు.

**- నిరుపేదలకు వస్త్రదానం.**



**కోరుకొండ, మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
కోరుకొండలో స్థానిక మోతి మసీదు నందు సోమవారం ఉదయం పది గంటలకు ముస్లిం సోదరులందరూ ఉపవాస దీక్షలు పురస్కరించుకుని చంద్రదర్శనం అనంతరం రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మసీదు మత గురువు సయ్యద్ ఇస్మాయిల్ ముస్లిం సోదరుల చేత ఈద్-ఉల్-ఫితర్ నమాజులు చదివించారు. ముస్లిం సోదరులందరూ దేశ సంక్షేమం, ప్రజా ఆరోగ్యం కోసం అందరూ బాగుండాలని భక్తిశ్రద్ధలతో దువా పఠనం చేశారు. ఒకరినొకరు ఆప్యాయతగా ఆలింగనం చేసుకుంటూ స్వీట్స్ తినిపించుకుంటూ, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి, హిందూ ముస్లింలు సోదరులతో మెలగడానికి రంజాన్ ప్రాతికగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా పేదలకు పిత్రదానం, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. సంతోషంగా మిఠాయిలు,సేమియా పంచారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ సుభాన్ సాహెబ్, షేక్ బాషా, షేక్ మొహిద్దిన్,మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు షేక్ బిజిలని,మసీదు కమిటీ సభ్యులు షీలార్,నవీన్,ఇర్ఫాన్,అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

**ఏపీ ప్రభుత్వం విచారణ నిష్పక్షపాతంగా చేపట్టాలి....**
**మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ డిమాండ్...**



**రాయవరం మార్చి 31 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
రాజమండ్రిలో అకాల మరణమునకు గురైన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణము క్రైస్తవ సమాజంనకు తీరని లోటు, ఆయన అనేక పేదలను, అనాధులను పోషించే గొప్ప వ్యక్తి అని రాయవరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ జె. సాల్మన్ రాజు తెలియచేశారు. మండల కేంద్రమైన రాయవరం లోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ.. పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయమై మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సంయుక్తముగా నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి సంతాపం తెలియచేసి వారి మరణం విషయమై నిరసన తెలిపారు. క్రైస్తవ సమాజములో ఎంతో పేరొందిన నాయకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పలు అనుమానాలకు దారి తీస్తున్నాయని తీవ్రముగా ఖండించారు. ప్రవీణ్ మరణం విషయం లో ప్రభుత్వం జోక్యం చేసుకొని క్రైస్తవ సమాజంను కాపాడాలని కోరారు.పాస్టర్ ప్రవీణ్ మరణం ప్రమాదం కాదని అది కేవలం హత్య అని క్రైస్తవులందరికి పలు అనుమానలు వున్నాయన్నారు. క్రైస్తవులకు ఉన్న అనుమానమును నివృత్తి చేయాలన్నారు. అది హత్య అయితే విచారణ జరిపించి హంతకులను గుర్తించి వారిని వెంటనే శిక్షించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోక్యం చేసుకొని క్రైస్తవ సమాజానికి రక్షణ కల్పించాలని, రాష్ట్రంలో మత స్వేచ్చను కాపాడాలని కోరారు. ప్రభుత్వం పక్షపాతం వహించకుండా సరియైన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలోనే మండల కేంద్రమైన రాయవరంలో మండలంలోని అన్ని గ్రామాల పాస్టర్లు క్రైస్తవ సంఘాలు శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయవరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. జె.సాల్మన్ రాజు, సెక్రటరీ రెవ. యం ప్రభావ్ కుమార్, ట్రెజరర్ రెవ. వి శ్యామ్యూల్ రాజు, వైస్ ప్రెసిడెంట్లు రెవ. యం విలియంకేరి, రెవ. బి చార్లెస్, జాయింట్ సెక్రటరీలు రెవ. పి ఎఫ్రాయిము, రెవ. సిహెచ్ లివింగ్ స్టన్, మండల ఫెలోషిప్ ఎడ్వైజర్స్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పాల్గొన్నారు.

# సీఎస్కేకు వరుస షాక్‌లు..?




**చెన్నై : ధోనీ జట్టులో ఉంటే చాలని మురిసిపోయిన అభిమానులు తమ అభిమాన జట్టు వరుసగా ఓడిపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. 'ఆరో' టైటిల్ ఖాతాలో వేసుకోవాలంటే సమస్యల నుంచి బయటపడాల్సిందే. ఐదుసార్లు ఛాంపియన్.. ధోనీ స్పెషల్ ఎట్రాక్షన్.. విజయంతోనే ఐపీఎల్ 2025 సీజన్ స్టార్ట్.. అంతా బాగుందనుకున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు వరుసగా రెండు షాక్‌లు. 'ఆరో' టైటిల్ రేసును విక్టరీతో మొదలుపెట్టిన సీఎస్కే ఒక్కసారిగా వెనకబడిపోతోంది. పైకి జట్టు అంతా బాగున్నా.. సమస్యలు చుట్టుముట్టాయి. అవేంటో ఓసారి చూద్దాం.**

### పవర్ ప్లేలో ప్రత్యర్థి దూకుడు..

జట్టులో భీకరమైన హిట్టర్లు లేరు. అలాగని సరైన బ్యాటింగ్ లైనప్ కాదా? అంటే అదేం కాదు. నాణ్యమైన క్రికెట్ ఆడే ప్లేయర్లు ఉన్న జట్టు చెన్నై సూపర్ కింగ్స్. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలను చూస్తే అంతా బాగుందే అనిపించినా.. మ్యాచ్‌లు జరిగేకొద్దీ లోటుపాట్లు బయటపడుతున్నాయి. టీ20ల్లో పవర్ ప్లే ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐపీఎల్‌లో ప్రతి జట్టూ దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాలని చూస్తుంటుంది. బంతి పాతబడితే స్పిన్‌కు అనుకూలంగా మారుతుంది. అప్పుడు పరుగులు చేయడం కష్టమవుతుంది. చెన్నై బ్యాటర్లు విఫలమైన ఈ విభాగంలో మాత్రం.. ప్రత్యర్థులు ఆధిపత్యం ప్రదర్శించారు. కనీసం 9 నుంచి 10 రన్‌రేట్‌తో సీఎస్కే బౌలర్లు పరుగులు ఇచ్చేశారు. రవిచంద్రన్ అశ్విన్ ఈసారి తేలిపోతున్నాడు. మూడు మ్యాచుల్లోనూ భారీగానే పరుగులు సమర్పించాడు. 9 ఓవర్లు వేసి 2 వికెట్లు తీసి 89 పరుగులు ఇచ్చాడు. ఉదాహరణకు తాజాగా జరిగిన రాజస్థాన్ మ్యాచ్‌ను తీసుకుంటే.. పవర్‌ప్లేలో ఆ జట్టు 79 పరుగులు చేసింది. ఆ తర్వాత మిగతా 14 ఓవర్లలో 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంటే తొలి 6 ఓవర్లలో భారీగా పరుగులు ఇస్తున్న చెన్నై బౌలర్లు.. తర్వాత మాత్రం కట్టడి చేయగలగుతున్నారు. అదే పవర్ ప్లేలోనూ పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తే గ్యారంటీగా విజయం సాధించేదని క్రికెట్ విశ్లేషకుల మాట. గత రెండు మ్యాచుల్లో విఫలమైన ఆల్‌రౌండర్ సామ్ కరన్‌ను ఈసారి పక్కనపెట్టి జేమీ ఓవర్టన్‌ను తీసుకుంది. అతడూ ధారాళంగానే పరుగులు (2 ఓవర్లలో 30 రన్స్) సమర్పించడం సీఎస్కేకు తలనొప్పిగా మారింది. పవర్ ప్లే తర్వాత.. పతిరణ, నూర్ అహ్మద్, రవీంద్ర జడేజా మాత్రమే పరుగులు కట్టడి చేస్తూ వికెట్లు తీస్తోన్న బౌలర్లు. బౌలింగ్‌లో మెరుగుకావాల్సిన అవసరం చాలా ఉందనేది కాదనలేని సత్యం. 11, 8, 0.. ఇవీ చెన్నై ఆడిన మూడు మ్యాచుల్లో ఆ జట్టు ఓపెనింగ్ పార్టనర్‌షిప్. వన్‌డౌన్‌లో వస్తోన్న కెప్టెన్ రుతురాజ్‌పై ఒత్తిడి ఉన్నా రెండు హాఫ్ సెంచరీలు చేశాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్ త్రిపాఠి ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నాడు. గత సీజన్ వరకు ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన రుతురాజ్ మళ్లీ అదే స్థానంలోకి వస్తే బాగుంటుంది.

# ఒకేచోట ఇద్దరు దిగ్గజాలు.. ద్రవిడ్‌ను పరామర్శించిన ధోనీ



**గువాహటి : గువాహటి వేదికగా ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో రాజస్థాన్ విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ఇద్దరు క్రికెట్ దిగ్గజాలు కలవడం అభిమానులను ఆకట్టుకుంది. సీఎస్కే ప్లేయర్ ఎంఎస్ ధోనీ, రాజస్థాన్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ముచ్చటించుకుంటూ ఉన్న వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఐపీఎల్‌కు ముందే రాహుల్ ద్రవిడ్ కాలుకు గాయమైన సంగతి తెలిసిందే. కట్టుతోనే తన జట్టు శిబిరానికి చేరిన ద్రవిడ్.. మ్యాచుల సమయంలోనూ ప్రతి మైదానానికి వెళ్తున్నాడు. అదేక్రమంలో గువాహటికి వచ్చాడు. ఈసందర్భంగా ద్రవిడ్ గాయంపై ధోనీ ఆరాతీశాడు. యువ క్రికెటర్లను ద్రవిడ్‌కు పరిచయం చేశాడు. వారందరితో ద్రవిడ్ ఓపికగా కరచాలనం చేయడం విశేషం.**

### '2023' మళ్లీ రిపీట్..

రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే విజయానికి చివరి ఓవర్‌లో 20 పరుగులు అవసరం. అప్పటికి క్రీజ్‌లో ధోనీ, రవీంద్ర జడేజా ఉన్నారు. రాజస్థాన్ బౌలర్ సందీప్ శర్మది ఆఖరి ఓవర్. అయితే, తొలి బంతికే ధోనీ భారీ షాట్‌కు యత్నించాడు. డీప్ మిడ్ వికెట్ ఫీల్డర్ షిమ్రోన్ హెట్‌మయెర్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఆ ఓవర్‌లో 13 పరుగులే సాధించడంతో సీఎస్కేకు ఓటమి తప్పలేదు. దీంతో రెండేళ్ల కిందట (2023) ఐపీఎల్‌లోనూ ఇదే పరిస్థితి. అప్పుడు కూడా ధోనీని కట్టడి చేసిన సందీప్ శర్మ తన జట్టుకు విజయాన్ని అందించాడు.

### రియాన్‌కు ఫైన్

ఐపీఎల్ 2025 సీజన్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు రియాన్ పరాగ్ రాజస్థాన్ సారథిగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. తాజాగా చెన్నైతో మ్యాచ్‌లో విజయం సాధించింది. అయితే స్లో ఓవర్‌రేట్ కారణంగా రియాన్‌కు జరిమానా పడింది. ఇలా ఈ సీజన్‌లో ఫైన్‌ను ఎదుర్కొన్న రెండో కెప్టెన్ రియాన్ పరాగ్. అతడికి రూ. 12 లక్షలు జరిమానా విధిస్తూ ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. అంతకుముందు ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య కూడా జరిమానాను ఎదుర్కొన్నాడు.

# కుమార్తె గురించి నితీశ్ రెడ్డితో కేఎల్ రాహుల్ సరదా సంభాషణ



**హైదరాబాద్ : దిల్లీ క్యాపిటల్స్ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అతియాశెట్టి తల్లిదండ్రులయిన విషయం తెలిసిందే. అతడి భార్య అతియా శెట్టి ఇటీవల పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆదివారం విశాఖలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు ముందురోజు ప్రాక్టీస్ సమయంలో రాహుల్ సన్‌రైజర్స్ ఆల్ రౌండర్ నితీశ్‌రెడ్డితో మాట్లాడుతున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.**

వీడియోలో నితీశ్, రాహుల్‌ను నీ కుమార్తె ఎలాఉందని అడగ్గా.. అతడు ఎంతో సంతోషంగా తన గారాలపట్టి గురించి చెప్తూ బాగుందని అన్నాడు. ఎంత చిన్నగా ఉందనే విషయాన్ని చేత్తో చూపించాడు. తన కుమార్తె గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన మోహంలో కనిపించిన ఆనందం చూసి నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అతియా..కేఎల్ రాహుల్ 2023లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. దిల్లీ క్యాపిటల్స్ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్.. భార్య ప్రసవం నేపథ్యంలో ఐపీఎల్‌- 2025 మొదటి మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. మెగా వేలంలో దిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం రూ.14 కోట్లకు కేఎల్ రాహుల్‌ని కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. సునీల్‌శెట్టి వారసురాలిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన అతియా.. 'హీరో', 'ముబారకన్', 'మోతీచూర్ ఛక్నాచూర్'లో నటించారు.

# వారి నిర్ణయం ప్రకారమే వన్‌డౌన్.. నా బ్యాటింగ్‌లో అదే మార్పు

## నితీశ్ రాణా




**రాజస్థాన్ : గత ఐపీఎల్ ఎడిషన్ వరకూ కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహించిన నితీశ్ రాణా.. గత మెగా వేలం అనంతరం రాజస్థాన్ రాయల్స్‌కు వచ్చాడు. తొలి రెండు మ్యాచుల్లో విఫలమైన అతడిపై మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచింది. అప్పుడు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ 8, 11 పరుగులు చేశాడు. అతడిని వన్‌డౌన్‌లో పంపించిన మేనేజ్‌మెంట్ ఫలితం రాబట్టింది. చెన్నైపై నితీశ్ 36 బంతుల్లోనే 81 పరుగులు రాబట్టాడు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. తన బ్యాటింగ్‌లో కొన్ని మార్పులు చేసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని నితీశ్ వెల్లడించాడు.**

"ఈ పిచ్‌పై కొత్త బంతితో బౌలింగ్ చేసినప్పుడే దూకుడుగా ఆడేందుకు అవకాశం ఉంటుంది. పరుగులు చేయడం సులువు. పాతబడితే మాత్రం కష్టమే. అందుకే, పవర్ ప్లే అత్యంత కీలకమని భావించా. బౌలర్‌ను బట్టి కాకుండా పిచ్ ఎలా ఉందనేది అంచనా వేసి బ్యాటింగ్ చేశా. బౌలర్ల పేస్‌ను ఉపయోగించుకొని ఫైన్ లెగ్, థర్డ్ మ్యాన్ వైపు షాట్లను కొట్టా. గత రెండు మ్యాచుల్లో బంతిని బలంగా బాదేందుకు ప్రయత్నించాం. కానీ, ఇప్పుడు మాత్రం బ్యాటింగ్‌లో మార్పు చేసుకొని ఆడా. ఇక వన్‌డౌన్‌లో రావాలనేది కోచ్‌ల నిర్ణయం. వారే సూచించారు. నేను ఎక్కడైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమే" అని నితీశ్ వెల్లడించాడు.

ఐపీఎల్‌లో చెన్నైతో ఇప్పటివరకు రాజస్థాన్ 30 మ్యాచ్‌లు ఆడింది. 2020 నుంచి తలపడిన 9 మ్యాచుల్లో సీఎస్కే ఏడింట్లో గెలవగా.. రాజస్థాన్ రెండు విజయాలను నమోదు చేసింది. 2023 చెపాక్‌లో సీఎస్కే ఓడిపోగా.. ఇప్పుడు గువాహటితోనూ పరాజయం ఎదురైంది. రెండు సందర్భాల్లోనూ క్రీజ్‌లో ధోనీ, జడేజా ఉండటం.. సందీప్ శర్మ చివరి ఓవర్ వేయడం గమనార్హం. అప్పుడు (2023లో) చివరి ఓవర్‌లో 21 పరుగులు అవసరం కాగా.. 3 పరుగుల తేడాతో రాజస్థాన్ గెలిచింది. ఇప్పుడు 20 పరుగులు చేయాల్సిన తరుణంలో చెన్నై 13 రన్స్ మాత్రమే చేసి 6 పరుగుల తేడాతో ఓడింది.

## ధోనీ అత్యంత విలువైన క్రికెటర్..

# బ్యాటింగ్ ఆర్డర్‌పై మరోసారి ఫ్లెమింగ్ స్పష్టత!



**రాజస్థాన్ : గత మూడు మ్యాచుల నుంచి ఒకటే ప్రశ్న.. ఎంఎస్ ధోనీ ఎందుకు ఆరో స్థానంలోపు బ్యాటింగ్‌కు రావడం లేదు?. ఇప్పటికే ఈ ప్రశ్నకు చెన్నై సూపర్ కింగ్స్ ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ సమాధానం ఇచ్చాడు. అయినా, మీడియా నుంచి మరోసారి ఎదురైంది. దానికి స్పందిస్తూ ఫ్లెమింగ్ స్పష్టతనిచ్చాడు. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో ధోనీ ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. అంతకుముందు బెంగళూరుతో పోరులో 8వ స్థానంలో ఆడాడు.**

"మ్యాచ్ పరిస్థితితోపాటు ధోనీ ఫిట్‌నెస్‌ను దృష్టిలోఉంచుకుని నిర్ణయం తీసుకుంటాం. రెండేళ్ల కిందట మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. అతడి ఫిట్‌నెస్‌పై పూర్తి అవగాహన ఉంది. మైదానంలో చురుగ్గానే ఉన్నప్పటికీ.. బ్యాటింగ్ విషయంలో మాత్రం 10 ఓవర్లపాటు ఆడుతూ పరుగెత్తడం చాలా కష్టం. మ్యాచ్ పరిస్థితిని బట్టి ఆర్డర్‌లో కాస్త ముందుకు వస్తాడు. అలాగని సగం ఇన్నింగ్స్ ఉన్నప్పుడు క్రీజ్‌లోకి రాలేడు. యువ క్రికెటర్లకు అవకాశం కల్పించాల్సిన అవసరమూ ఉంది" అని ఫ్లెమింగ్ తెలిపాడు.

### భారం అవుతున్నాడా?

సీఎస్కేకు ధోనీ భారంగా మారుతున్నాడా? అనే ప్రశ్నపై ఫ్లెమింగ్ అసహనం వ్యక్తంచేశాడు. గతేడాదే దీనిపై స్పష్టత ఇచ్చినట్లు గుర్తు చేశాడు. "మాకు అత్యంత విలువైన ప్లేయర్ ఎంఎస్ ధోనీ. నాయకత్వం, వికెట్ కీపింగ్ విషయంలో కీలకం. అలాంటి ప్లేయర్‌ను తొమ్మిది లేదా పది ఓవర్లు ఆడించాలని మేం అనుకోవడం లేదు. అతడి ఫిట్‌నెస్ సరిపోదని మాకు తెలుసు. అందుకే, 14 ఓవర్ల నుంచైనా బ్యాటింగ్‌కు వెళ్లేలా సన్నద్ధం చేస్తున్నాం. అయితే, బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉన్నవారిని బట్టి నిర్ణయాలు ఉంటాయి" అని ఫ్లెమింగ్ వెల్లడించాడు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక



# డాన్స్ ఫ్లోర్‌పై దివి ధమాకా... ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా!

బిగ్ బాస్ షోతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దివి వధ్యా, సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ఆకర్షణీయమైన పోస్టులతో అభిమానులను మెప్పిస్తున్న సంగతి తెలిసిందే. మహర్షి, గాడ్ ఫాదర్ వంటి సినిమాల్లో చిన్న పాత్రల్లో నటించిన ఆమె, గ్లామర్ అప్‌డేట్‌లతో సినీ ప్రాజెక్టులకు సమీపిస్తున్న తరుణంలో ఇన్‌స్టాలో పోస్టులు హీటెక్కిస్తున్నాయి.తాజాగా దివి ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన సాలిడ్ నైట్ పార్టీ లుక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. గచ్చిబౌలిలో ఓ క్లబ్‌లో ఎంజాయ్ చేస్తూ తీసుకున్న ఈ ఫోటోల్లో ఆమె కళ్లజోడు, బ్లాక్ ఔట్‌ఫిట్‌తో నలుగురిలో స్టాండ్ అవుట్ అవుతోంది. నలుపు రంగు ఫిట్ డ్రెస్, సన్నగా వదిలిన జుట్టు, సింపుల్ మెకప్‌తో ట్రెండీ లుక్‌ను ప్రెజెంట్ చేసింది దివి. దివి వేసుకున్న ఈ డ్రెస్ డీప్ నెక్ కట్‌తో ఉండి, ఆమె స్టైలిష్ నైటౌట్ వైబ్స్‌ను హైలైట్ చేస్తోంది. మినిమల్ మేకప్, సింపుల్ నెక్‌లెస్, డార్క్ షేడ్స్ గ్లాసెస్‌తో ఆమె ఎలిగెన్స్‌ను మెరుగ్గా చూపించగలిగారు. బ్యాక్ లైట్ అంబియన్స్‌లో తీసిన ఫోటోలు ఆమె గ్లో ను రెట్టింపు చేశాయి. ఈ ఫోటోలకు సంబంధించిన క్యాప్షన్ శనివారం వీకెండ్ లవ్ అంటూ పెట్టిన దివి, వారాంతాన్ని స్టైలిష్‌గా సెలబ్రేట్ చేసిందని చెప్పకనే చెబుతోంది.హంగామా హెూ గయా అంటూ ఫిల్మీ టచ్ ఉన్న సంగీతాన్ని కూడా వీడియోలో జత చేస్తూ సింపుల్ సిగ్నల్ ఇచ్చినట్టే చేశారు. దీంతో నెటిజన్లు "దివి ఎలా కనిపించినా అందమే, బ్యూటీ అండ్ బోల్డ్‌నెస్ కాంబో" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. వాస్తవానికి దివి కెరీర్‌లో సినిమాల కన్నా సోషల్ మీడియాలో ఆమె క్రేజ్ ఎక్కువగా కనిపిస్తోంది. కానీ ఇలాంటి స్టైలిష్ అప్‌డేట్‌లు చూసిన తర్వాత మాత్రం ప్రొడ్యూసర్స్ కూడా ఆమెను పట్టించుకోవడం ఖాయం అనిపిస్తోంది. మరి ఈ పిక్స్ తర్వాత దివి కొత్త సినిమాల్లో ఛాన్సులు కొట్టేస్తుందా అనేది చూడాలి.



# మ్యాడ్‌స్క్వేర్ యూనిట్ సందడి

'మ్యాడ్'కు సీక్వెల్‌గా తెరకెక్కిన చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. శుక్రవారం ఈ సినిమా విడుదలైంది. ఎంపురాన్, రాబిన్‌హుడ్ సినిమాల పోటీని తట్టుకుని కూడా ఈ సినిమా హిట్‌టాక్‌ను అందుకుంది. కథానాయకులుగా నార్నె నితిన్, సంగీత్‌శోభన్, రామ్ నితిన్ నటించారు. కళ్యాణ్‌శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. సూర్యదేవర నాగవంశీ సమర్పించారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావటంతో చిత్ర యూనిట్ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించింది.



# కుర్రకారుపై త్రిప్తీ డిమ్రీ అందాలన వల

# హీరో ప్రభాస్ పీఆర్వోపై కేసు నమోదు



బంజారాహిల్స్ (తెలంగాణ) : తనను చంపుతామని బెదిరించిన హీరో ప్రభాస్ పీఆర్వోగా చెప్పుకుంటున్న వ్యక్తిపై యూట్యూబర్ చేసిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ %-% 44లో డయల్ న్యూస్ అనే యూట్యూబ్ ఛానల్‌లో విజయ్ సాధు అనే జర్నలిస్ట్ అసోసియేట్ ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. తన డయల్ న్యూస్ ఛానల్‌లో ఈ నెల 4న హీరో ప్రభాస్‌కు మేజర్ సర్జరీ జరిగిందంటూ ఓ వీడియోను విజయ సాధు పోస్ట్ చేశాడు. ఈ వీడియో వైరల్ అయ్యింది. మరుసటి రోజు సురేష్ కొండి అనే వ్యక్తి ఫోన్ చేసి తాను ప్రభాస్ పీఆర్వోనని పరిచయం చేసుకున్నాడు. డార్లింగ్ ఇన్ డేంజర్ అనే హెడ్డింగ్‌తో ప్రభాస్‌కు మేజర్ సర్జరీ జరిగిందంటూ, అనారోగ్యం బారిన పడ్డాడంటూ డయల్ న్యూస్ యూట్యూబ్‌లో పెట్టిన పోస్ట్‌కు ఏమైనా ఆధారాలు ఉన్నాయా? అని సురేష్ ప్రశ్నించాడు. వెంటనే ఆ వీడియోను డిలీట్ చేయాలని బెదిరిస్తూ అసభ్య పదజాలంతో దూషించాడు. అయితే ఈ వీడియోను విజయ సాధు డిలీట్ చేయలేదు. దీంతో సురేష్ ఈ పోస్ట్‌ను ప్రభాస్ ఫ్యాన్స్‌కు పంపించాడు. ఈ పోస్ట్ చూసిన ప్రభాస్ అభిమానులు ఫోన్‌కాల్, ఎస్ఎంఎస్, వాట్సప్ మెసేజ్‌లలో విజయ సాధును తీవ్రంగా దూషిస్తూ నిన్ను చంపేస్తాం..నీ ఆఫీసును తగలబెడతాం%ొ%. అంటూ హెచ్చరించారు. అంతేకాకుండా ఈ నెల 6వ తేదీన ఉదయం 10 మంది యువకులు యూట్యూబ్ కార్యాలయానికి వచ్చి తాము ప్రభాస్ అభిమానులం అంటూ న్యూసెన్స్ చేయగా భయాందోళనకు గురైన విజయ సాధు డయల్ 100కు ఫిర్యాదు చేశాడు. జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకుని అల్లరి మూకలను పంపించి వేశారు. న్యూసెన్స్‌కు కారణమైన సురేష్ కొండిపై చర్యలు తీసుకోవాలంటూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

# ఆదిత్య 369' సీక్వెల్‌కు కథ సిద్ధం : బాలకృష్ణ



"ఆదిత్య 369ః సినిమా సీక్వెల్‌కి కథ సిద్ధమైంది. పార్టు 2 సబ్జెక్టును ఒక రాత్రిలో ఫైనలైజ్ చేశాం. నేను, సింగీతం గారు మళ్లీ మాట్లాడుకోవాలి. ఇది ఫస్ట్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్. రీ రిలీజ్ తర్వాత ఇండియన్ ఫిల్మ్ కమ్యూనిటీ అంతా ఈ సినిమా గురించి మాట్లాడుకుంటుంది. ఈ సినిమాలో ముఖ్యమైన శ్రీకృష్ణ దేవరాయలు పాత్రను నేను చేయటానికి కారకులైన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారికి రుణపడివుంటా. ఈ సినిమా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గార్లకు హ్యాట్సాఫ్' అని కథానాయకుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'ఆదిత్య 369' సినిమా ఈనెల నాలుగోతేదీన రీ రిలీజ్ కానుంది. 34 సంవత్సరాల తర్వాత 4ఓ డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో బాలకృష్ణ మాట్లాడారు. వీడియో బైట్‌ను సింగీతం శ్రీనివాసరావు విడుదల చేశారు. అతిథులుగా బాబీ, అనిల్ రావిపూడి తదితరులు పాల్గొన్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339